విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 10 ఆగస్టు, 2024. 4 పేజీలు

పోస్టాఫీసులలో తిరంగ పతాకాల విక్రయాలు

విశాలాంధ్ర - కొండాపురం : దేశవ్యాప్తంగా ఆగస్టు 9 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే ఆగస్టు 15న 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కునేందుకు ఊరూవాడ సిద్ధమవు తోంది. ఈ సందర్భంగా తపాల శాఖ హర్ ఘర్ తిరంగా 3.0 పేరుతో జాతీయ జెండాలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసే అవకాశాన్ని దేశ ప్రజలకు కల్పించింది. అన్ని పోస్ట్ ఆఫీస్‌లలో కూడా జాతీయ పతాకాలు విక్రయిస్తున్నారు. ఒక్కొక్క పతాకం ఖరీదు రూ.25. ఆన్లైన్లో ఒక వ్యక్తి గరిష్టంగా 5 పతాకాలను తెప్పించుకునేందుకు వీలుంది. ఆన్లైన్లో వీటిని బుక్ చేస్తే తపాల సిబ్బంది అడ్రస్‌కు తీసుకొచ్చి ఇస్తారు. జెండా పొడవు, వెడల్పులు 30 మరియు 20 అంగుళాలుగా ఉంటుంది. ఈ- పోస్ట్ ఆఫీస్ వెబ్సైట్ నందు ఈనెల 13వ తేదీ అర్ధరాత్రి వరకు ఆన్లైన్ బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉన్నట్లు సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మైపాడు ఘాట్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

: మంత్రి డాక్టర్ నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు మైపాడు గేటు కిసాన్ నగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన విగ్రహ ప్రతిష్ఠా మహా కుంభాభిషేకాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మహాకుంభాభిషేకాల ఉత్స వాల్లో మంత్రి పాల్గొని సాయినాథుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మైపాడు గేటు సమీపంలో వెలసిన శ్రీఅభయ ఆంజనేయస్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక మైపాడు తెప్పోత్సవం ఘాట్‌ని ఆయన సందర్శించారు. స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఘాట్‌కి పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థలజీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ నగరాధ్యక్షుడు మామి డాల మధు, స్థానిక టీడీపీ నేతలు కోవి రమణయ్య, నారాయణరెడ్డి, వెంకారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు ఏర్పాటు

రాష్ట్ర వైద్యా ఆరోగ్య మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమమంత్రి వై సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు బయ్యా రవి, బయ్యావాసు మరికొందరు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలిసిస్ సెంటర్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రెండు నెలల్లోనే పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు మొదలు పెట్టిందన్నారు. నెల్లూరు జిల్లా1200మంది కిడ్నీవ్యాధితో బాధపడుతున్నారని, రాష్ట్రంలో సుమారు 11 వేలకొత్త కేసులు నమోదయ్యాయన్నమంత్రి, డయాలసిస్ సెంటర్లను విరివిగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో ఆరు డయాలసిస్ యూనిట్లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రోజు రోజుకు కిడ్నీ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుందని దేశంలో 3.40 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతుంటే, ప్రతిఏటా 2.30 లక్షల మంది కొత్తగా ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు మంత్రిచెప్పారు.రాష్ట్రంలో గతఐదేళ్లలో పాలన గాడి తప్పిఆర్థికంగారాష్ట్రంనష్టపోయిందని,అప్పులు ఎక్కువై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదన్నారు. అయినా పేదలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిసారిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ప్రభుత్వం తన పని తాను చేస్తుందని, స్వచ్చంద సంస్థలు, దాతలు కూడా విరివిగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకుముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. గతంలో విద్య, వైద్యానికి దాతలు ఎనలేనిసేవలు అందించారని, అదేతరహాలో ఇప్పుడు కూడా ముందుకు రావాలని మంత్రి కోరారు.దాతలు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే వీటి నిర్వహణను ప్రభుత్వం భరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలో వింజమూరు, పొదలకూరులో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు శాసనసభ్యులు

2

కార్పొరేట్లను తరిమికొడదాం-వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకుందాం

రైతు కార్మిక సంఘాల ఐక్య వేదిక

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కార్పొరేటర్లను తరిమి కొట్టండి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించండి అనే నినాదంతో క్విట్ ఇండియా రోజు అయినా ఆగస్టు 9వ తేదీ దేశవ్యాప్తంగా రైతులు క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని చేపట్టారు. అందులో భాగంగా నెల్లూరులోని రైతు కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ నుంచి వీఆర్సీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వరకు నిరసనర్యాలీ చేపట్టారు ఈసందర్భంగాఅంబేద్కర్ విగ్రహంవద్ద జరిగిన సభలో పలువురు రైతు కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని రైతుల ఆత్మహత్యలు లేకుండా చూస్తానని చెప్పారు అలాగే స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం పంటకు మద్దతుధర కల్పిస్తామని బహిరంగ సభలో చెప్పిన ప్రధానమంత్రి అది మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో మాత్రం కార్పొరేట్ శక్తులకు ద్వారా చేస్తున్నాడు కనుక తక్షణం ఈ విషయాన్ని స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి న్యాయం చేసే విధంగా చేయాలని అంతవరకు రైతాంగం యొక్క పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. ఢిల్లీలో రైతు ఉద్యమం తర్వాత ప్రధానమంత్రి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలం చెందారని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వ్యవసాయ యాత్ర రంగాలకు చెందిన అన్ని రంగాలను ఆదానీ అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీల అధికారులను సలహాదారులుగా నియమించిందని దీనివలన వ్యవసాయ రంగం పూర్తిగా కార్పొరేట్ శక్తు ల చేతిలోకి వెళ్ళిపోతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండ గట్టి ఎందుకు రైతాంగమంతా ఒక తాటిపైకి వచ్చి ఉద్యమ చేయవలసిన అవసరం ఉన్నదని రైతులు లేనిదే భారతదేశం లేదు అటువంటి రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని ఇప్పటికైనా విడనాడి రైతాంగ సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా సానుకూలంగా స్పందించాలని లేకపోతే ఢిల్లీలో గతంలో జరిగిన రైతు ఉద్యమం భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జరుగుతుందని అందుకు రైతాంగమంతా సిద్ధంగా ఉన్నదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కార్మిక సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు రైతు సంఘం నాయకులు గంగపట్నం రమణయ్య ,శానవాస్, చిరసానికోటిరెడ్డి,చంద్రారాజగోపాల్,పులిగండ్ల శ్రీరాములు, మూలె వెంకయ్య, సునీత, లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కె ఆంజనేయులు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్, పుల్లయ్య లతోపాటు పలువురు రైతు, కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పన్నుల వసూళ్లను

వేగవంతం చేయండి

కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నగర పాలకసంస్థ పరిధిలోని ఆస్తిపన్ను, కమర్షియల్ భవనాల పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సూర్యతేజ సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శు క్రవారం సమీక్ష సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సచివాలయం వారీగా కార్యదర్శుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిర్దేశించిన విధానాలను అవలంబించి వసూళ్ల ప్రక్రియకు రెవెన్యూ సిబ్బంది అంతా కృషి చేయాలని సూచించారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రతిభవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను పర్యవేక్షిస్తూ కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు రెవెన్యూ అధికారులంతా కృషి చేయాలనికమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు,రెవిన్యూఇన్స్పెక్టర్లు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో మౌలిక వసతులు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి) తన దృష్టికి తీసుకొచ్చారని, ఆమేరకు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఆరోగ్యశ్రీకి పేరు మార్చి ఎన్‌టిఆర్ వైద్యసేవగా అమలుచేస్తు న్నామని, ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యంచేస్తున్నట్లువస్తున్న ఆరోపణలు అవాస్తమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌ద్వారా పేదలకు వైద్య సేవలు అందిస్తుందని మంత్రి గుర్తుచేశారు. ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్యసేవ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం జీరో వెకెన్సీ చూపించిందని,వాస్తవంగా ఆసుపత్రల్లో చాలా పోస్టులు ఖాళీగా వున్నాయని, సుమారు 3వేలపైగా వెకెన్సీలు వున్నాయని, త్వరలో వైద్యారోగ్యశాఖలో ఖాళీ పోస్టులభర్తీకిచర్యలు చేపడ్తామని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రోగుల సహాయం కోసం సెంట్రలైజ్డ్ హెల్ప్‌డెస్క్, డాష్ బోర్డును ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. తొలుత నెల్లూరు పర్యటనకు విచ్చేసిన మంత్రికి ప్రభుత్వ వైద్యశాలలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ శిద్దానాయక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వసుంధర,డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.మస్తాన్‌బాషా, పలువురు వైద్యులు, వైద్యసిబ్బంది, ప్రజా ప్రతినిధులు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని దేవాలయలలో శ్రావణ మాసంమొద టి శుక్రవారం సందర్భంగా రాపూరు ముద్దులు మడుగులో సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప దేవాలయంలో వెలసి యున్న శ్రీ ఆదిలక్ష్మీ దేవికి ప్రదాన అర్చకులు రాము స్వామి వెదమం త్రాల నడుమ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాపూరు లోని శివాలయంలో శ్రీ పార్వతి దేవి కి అలయప్రదానార్చకులురామనాధే శ్వర శర్మ ప్రత్యేక అభిషేకాలు ప్రత్యే క పూజలు నిర్వహించారు.రాపూరు గ్రామ దేవత రాపూరమ్మకు ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరావు రాపూరమ్మకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.రాపూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అలయ ప్రదాన అర్చకులు కారం చెడు వేంకటేశ్వర స్వామి,రామనాధెశ్వర శర్మలు వెద మంత్రాలనడుమ అభిషేకాలు,ప్రత్యే క పూజలు నిర్వహించారు.భక్తులు నేత్రానందం గా దర్శించుకోండి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల కృపకు పాత్రులైనారు.

మాదిగల విజయోత్సవ సభకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ రాక

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని తెగచెర్ల గ్రామంలోఎమ్మా ర్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతిని ధి గోవిందు రంగయ్య మాదిగమాట్లాడుతూ.రాపూరు పట్టణంలోని కచేరి ప్రాంగణంలో ఈనెల 11వతేదీ జరిగే మాదిగల విజయోత్సవ సభకు ముఖ్యఅతిథిగా వెంకటగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వస్తున్నారని, అదేవిధంగా టిడిపి, బిజెపి, జనసేన ఆహ్వానిస్తున్నామన్నారు.

అన్న క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించడం పట్ల హర్షం

విశాలాంధ్ర-కొండాపురం:: మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పట్టణంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ పేద ప్రజల ఆకలి తీర్చింది. ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం అందించిన ధాత మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అప్పట్లో పేద ప్రజానీకం కొనియాడారు. సాధారణ ఎన్నికల కోడ్ కారణంగా అన్న క్యాంటీన్ తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది. అయితే, ఎన్నికలు జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల తర్వాత తిరిగి శుక్రవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామకృష్ణ మాట్లాడుతూ, ఆగస్టు 15 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 100 అన్న క్యాంటీన్ లను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ప్రారంభిస్తారని తెలిపారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నారని మరో మూడు హామీలు ఆగస్టు 15న నెరవేరబోతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో ఉదయగిరి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం తమ సొంత నిధులను వెచ్చించి అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని అభినందిస్తూ వారికి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదములు తెలిపారు.

పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చెర్మన్ ఎన్నికల

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని చెన్ను రామచంద్రారెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో, ప్రభుత్వ బాలికల పాఠశాల కమిటి ఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి. బాలుర ఉన్నత పాఠశాల కమిటి చైర్మన్‌గా చింతగుంట సుప్రజను,వైస్ చైర్మన్ గా షేక్ ఆఫ్రిన్ ను ఎన్నుకున్నారు. అనంత రం వారిచే ఉపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షులు అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే విద్యా కమిటీ ఎలక్షన్స్ నిర్వహిస్తున్నామని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విద్యా విధానం పట్ల ఉన్న అభిలాషను తెలియజేస్తుందని ,గత ప్రభుత్వంలో ఈ పాఠశాలలో విరిగిన టేబుల్స్ ను రిపేర్ చేయించుకోవడానికి డబ్బులు లేని పరిస్థితితులని, కానీ తమ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత నిస్తుందని, నియోజకవర్గ ఎమ్మెల్యే కి తెలిపి విరిగిపోయిన బెంచులను బాగు చేయిస్తానని , చైర్మన్గా ,వైస్ చైర్మన్గా ఎన్నికైన వారికి తమ శుభాకాంక్షలు అని, విద్యార్థులందరూ కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పచ్చిగల్ల రత్నయ్య, ఏదోటి కోటి నాయుడు, రవణమ్మ, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, సయ్యద్, ఆరిఫ్, కూనిపోగు కన్నయ్య, శ్రీపురం రాజా, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర గ్రామ్ స్వరాజ్ అభియాన్ శిక్షణ

20

విశాలాంధ్ర:రాపూరు: రాపూరుమండల కార్యక్రమంలోఈనెల 8 తేది నుం డి 10 వతెది వరకు మండలం లోని పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర గ్రామ్ స్వరాజ్ అభయాన్ కా ర్యక్ర మం పై మండల కార్యాలయ సమివే శ హాలులో శిక్షణ ఇవ్వడంజ రుగు తుందని మండల పరిపాలనా ధి కారి సి హెచ్. శివ భాస్కర్ రావు తెలియజెసారు.మొదటి రోజు గురు వారం పంచాయతీ ఇంచార్జీ విస్తీర్ణా నధికారి,మరియు రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్ శ్రీనివా సులు అద్వార్యంలో జరిగిన శిక్షణా సమావేశానికి అధ్యక్షులుగా మండ ల పరిపాలనాధికారి సి హెచ్. శివబాస్కర్ రావు వహించిన సమా వేశంలో గురువారంనుండిశనివారం వరకు 3 రోజులు మండ లంలోనిపం చాయతీ కార్యదర్శు లందరికిమాస్టా ర్ శిక్ష ణా కారులచె పంచా యతీల్లో శానిటే షన్,ఘన వ్యార్థాల నిర్వహ ణ పై క్షేత్రం స్థాయిపరిశీలన, 2024- 25 గ్రామ పంచాయతీ అభి వృద్ధి ప్రణాళికలు తయారు గురించి శిక్ష ణా ఇవ్వడం జరిగింది.రెండవరోజు శుక్రవారం మండలం లోని బొజ్జా పల్లి సాలిడ్ వేస్ట్ మేనెజ్ మెనట్ షేడ్లు పరీశీలన పంచాయతీ కార్యద ర్శుల కు అవగాహన సదస్సును శిక్షణా కారులచె అవగాహన కల్పిం చారని మండల పరిపాలనా అధికా రి శివ భాస్కరావు, విస్తరణ అధికారి ఎన్ శ్రీనివాసులుతెలియజెసారు.ఈ కార్యక్రమంలో గార్డెన్స్ మిత్ర స్వచ్చం ద సమస్త పాల్గొన్నారు.

పిల్లలకు వాటర్ బాటిల్స్ స్టేషనరీ పంపిణి

విశాలాంధ్ర-రాపూరు: ప్రముఖ పారిశ్రామికవేత్త రాపూరు అభివృద్ధికి తనవంతు సహాయ మందిస్తూ ఆలయ పునర్ నిర్మాణాలలో తన వంతు సహాయం సహకారాలు అందిస్తున్న బండి వేణు గోపాల్ రెడ్డి నేతృత్వంలో రాపూరు మండలంలోని నెల్లెపల్లి సంగం ఎస్‌టి కాలని తెలుగు గంగ డెయాబ్లెషిన్ సెంటర్‌లో వున్న ఎస్టీ పిల్లలకు,వాటర్ బాటిల్స్ పెన్ను లు స్టేషనరి బండి రత్నాకర్ రెడ్డి పంపిణి చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగం పెద్ద పెంచల నరసయ్య, కాలని వాసులు పాల్గొ న్నారు.

రీ అడిట్ నిర్వహించాలని వినతి పత్రం

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని ఆమని చెరివెళ్ల ఫీల్డ్ అసిస్టెంట్ పై రీఅడిట్ నిర్వహించాలని గ్రామ తెలుగుదేశం నాయకులు గాలిబోయిన సుబ్బరాయుడు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలోని ఉపాధి హామీ కల్పించకుండా 30 నుంచి 40 మంది పేర్లు దొంగ మాస్టర్లు నమోదు చేసి అవినీతికి పాల్పడ్డాడని ఆయన అన్నారు. గ్రామానికి వచ్చిన ఆడిట్ వాళ్లకు ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన అవినీతి గురించి సాక్షా ఆధారాలతో ఇచ్చానని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ డిఆర్పీలతో చేతులు కలపడంతో గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడలేదని బహిరంగంగా చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తంచేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ పై రీఅడిట్ నిర్వహించాలని ఫీల్డ్ లో అవినీతి గురించి సాక్షాధారాలతో నిరూపిస్తానని ఆయన చాలెంజ్ చేశారు. దయవుంచి డ్వామా అధికారులు రీఆడిట్ నిర్వహించాలని ఆయన కోరారు.

అన్ని రకముల విత్తనాలు కలిపి పోలంలో చల్లు కోవాలి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరుమండ లం లోని గోనుపల్లి గ్రామానికి శు క్ర వారం పోదలకూరు సహాయ వ్యవ సాయ సంచాలకులు శివ నాయక్, మరియు అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మెనెజర్ మునిరత్నం,ఎంటి సుబ్బ య్య హజరై గ్రామం లోని లక్కాకుల ముళిశ్వరమ్మ తన పోలములో 15 రకాల పంట విత్తనములు సజ్జలు, జోన్లు,రాగులు, అలసందులు, పెసర, ముడి నగలు, కోర్రలు, ఆవాలు, గొగులు, బొండ, అరికాలు, అనుములు,పిల్లి పెసర,ఉలవలు, మొక్క జోన్నలు 15 రకాల విత్తనముల బీజామృతంతో విత్తన శుద్ధి చెసి ఒక ఎకరా పోలంలో విత్తనములు వెద జల్లెరు దీనివలన అన్ని రకముల పోషకాలు ఈ పంటల మొక్కలు ద్వారా భూమి సమకూర్చి,సేంద్రియ పదార్థాలు ఎక్కువ మోతాదులో భూమికి అందిస్తుంది మరియు సూక్ష్మజీవులు అభివృద్ధి జరుగు తుందని కావున రైతులందరు తమపోలంలో పై చెప్పిన పై రకముల విత్త నాలు అన్ని కలిపి పోలాలో చల్లుకోవాలని తెలియజె సిన రాపూరు మండల వ్యవసాయ అధికారి.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర -అనంతసాగరం : ఆగస్టు 15వ తేదీన కోలాకీర్తిశేషులు కోలా ఓబయ్య, కోలా పెంచలయ్య జ్ఞాపకార్థంగా కుమారులు అనంతసాగరం ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేయనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు బత్రెడ్డి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం ప్రతిభా పురస్కారాల ప్రశంసా పత్రాలను, మొదటి బహుమతి 5000, రెండో బహుమతి 4000, మూడో బహుమతి 3000నగదును ప్రధానోపాధ్యాయురాలుకు కోలా చంద్రశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెటుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేత సుబ్బారెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు పాల్గొన్నారు.

కందుకూరు సిఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే వెంకటేశ్వరరావు శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్నంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు ప్రజలకు శాంతియుతమైన జీవనానికి అవసరమైన పోలీస్ సింగ్ను నిర్వహించడం తమ కర్తవ్యం ఈ సందర్భంగా చెప్పారు

టీ దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టీ కొట్టు దగ్ధం విషయమై షాపు నిర్వాహకుడు ఎమ్ .కృష్ణారెడ్డిని శుక్రవారం ఉదయం పరామర్శించి ఘటన జరిగిన పూర్వపరాలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్. కార్యక్రమంలో వైకాపా నాయకులు తోకల కొండయ్య గంగిరెడ్డి పిడీకీటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

పాసు పుస్తకం పోయినది

గుత్తా వెంకటమ్మ భర్త లేట్ వెంకట సుబ్బయ్య , డోర్ నెం. 11-1-44, కొత్తూరు రోడ్డు, కోవూరు గ్రామం & మండలం, ఎస్పీ ఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నేను కోవూరు మండలం నుండి బస్సులో ఆసుపత్రికి పోవుచుండగా మార్గ మద్యంలో దస్తావేజులు వున్న ఫైల్ పోయినది. దాస్తావేజుల వివరాలు మహిమలూరు గ్రామంలోని ఖాతా నెంబరు 594, సర్వే నెం. 167రు పట్టా నెం. 751853452కె. 594 భూమియొక్క పట్టాదారు పాసుపుస్తకం పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రసుకు గాని క్రింది ఫోన్ నెంబరుకుగానిక తెలుపగలరు.

ఫోన్‌నెం. 9700468729.

ఆక్రమిత భూములను పేదలకు పంపిణీ చేస్తాం: టిడిపి

విశాలాంధ్ర-మనుబోలు : వైసీపీ నేత కొమ్మలపూడిలో ఆక్రమించుకున్న 40 ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేస్తామని టిడిపి సీనియర్ నేత కూరపాటి విజయ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ చెరుకుముడి రెవెన్యూ పరిధిలో 40 ఎకరాలు ఆక్రమించుకున్న వైసీపీ నాయకుడు చెందులూరు శ్రీనివాసులపై సుమోటోగా సిఐడి పోలీసులు కేసులు పెట్టాలని లేదా, రెవెన్యూ అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరుకుముడి రెవెన్యూ గ్రామంలో పేదల భూములను, అదే కాక ప్రభుత్వ భూములను, వైసిపి నాయకుడు చెందులూరు శ్రీనివాసులు ఆయన కుటుంబ సభ్యులు ఆక్రమించారని రెవెన్యూ వెబ్సైట్లను హ్యాకర్లతో ట్యాపరింగ్ చేసి దాదాపు 42 ఎకరాలు 1 బీ, అడంగలను, రెవెన్యూ రికార్డుల్లో చేర్చడం జరిగిందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బాగోతం కూడా తొందర్లోనే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలుస్తారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందల పెంచలయ్య ,గుండాల రమేష్, రఘురామయ్య, తిరుపయ్య తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలలో స్థానిక నాయకులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని పాలెం గ్రామంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర కుమారుని వివాహానికి శుక్రవారం మధ్యాహ్నం హాజరై పెండ్లి కుమారునికి అక్షంతలు వేసి కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహేందర్ రెడ్డి కనిగిరి, మాజీ ఎమ్మెల్యే కందుకూరు వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ వీరి వెంట ఓలేటి వారి పాలెం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి అనుమోలు లక్ష్మీనరసింహం గణేశం గంగిరెడ్డి కాపులూరి. మురార్జీ సీమల రాజా చింతలపూడి మోహన్ రావు వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ చొరవతో రహదారులకు మహర్దశ

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని విరువూరు ఎస్సీ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కర్ర తుమ్మ చెట్లు పెరిగిపోయి రాకపోకలకు విరువూరు గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో మాజీ సర్పంచ్ కుమారుడు యువ నాయకుడు జి.ప్రవీణ్ ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతో ఈ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు.ఆయన వెంటనే స్పందించి ఆ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించేలా చేయమని యువ నాయకులకు సూచించారు. దాంతో ఉప సర్పంచ్ యువ నాయకులు ప్రవీణ్ దగ్గర ఉండి కాలనీలోని అన్ని రోడ్లకు ఇరువైపుల చెట్లను తొలగించడంతో ఇబ్బందులు తొలిగాయి.

ఎస్ఐగా మోర్ల శివ శంకర్ రావు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల నూతన ఎస్సైగా మోర్ల శివ శంకర్ నియమితులయ్యారు. ప్రస్తుతం నెల్లూరు సౌత్ ట్రాఫిక్లో ఎస్సై గా విధులు నిర్వహిస్తు సాధారణ బదిలీల్లో బాగంగా రాపూరు ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వు లు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ ఐ మాల్యాద్రిని నెల్లూరు విఆర్కు తరలించారు.

స్కూల్ కమిటీ ఎన్నికల్లో టిడిపి హవా

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 8వ తేదీన జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులే స్కూల్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన, బలపరిచిన అభ్యర్థులే తల్లిదండ్రుల స్కూల్ కమిటీ చైర్మన్గా ఎన్నికయ్యారు. అలాగే దాదాపుగా అన్నిచోట్ల ఏకగ్రీవాలు చేయడం జరిగింది. అలాగే గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారం చేపట్టడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే ఎన్నికల్లో గెలుపెట్టడమే కాకుండా వారిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు నాయకులు చక్రం తిప్పారు. అయితే అధికారం లేనందున వైసీపీకి చెందిన అభ్యర్థులు ఎవరు దాదాపుగా పోటీ చేయలేదు. అధికార పార్టీకి చెందిన, బలపరిచిన వారే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా, సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 57, ప్రాథమికోన్నత పాఠశాలలో 7, ఉన్నత పాఠశాలలో 6, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాల ఒకటి ఉన్నాయి. వీటన్నింటికీ స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలను నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ తెలిపారు.

ఎంపీ సొంత నిధులతో బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీకి

ఇద్దరు వికలాంగులు ఎంపిక

విశాలాంధ్ర -అనంతసాగరం : నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యులు వేమీరెడ్డి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో బ్యాటరీ ట్రై సైకిళ్లను సోమశిల గ్రామానికి చెందిన రెండు కాళ్లు పనిచేయని ఇద్దరు వికలాంగులను లింగాల కామేశ్వరి, ఎల్లంపల్లి సుబ్బరాయుడు లను ఎంపిక చేసుకున్నట్లు సోమశిల తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం వేమిరెడ్డి పిఎ విశ్వం, సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ ఈ ఇద్దరు వికలాంగుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. త్వరలో ఇద్దరికి బ్యాటరీ సైకిల్స్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందజేయనున్నారు.

ఏసి బస్సు షెల్టర్లను అందుబాటులోకి తేవాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలో గతంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏసి బస్సు షెల్టర్లను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శుక్రవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో మంత్రి నారాయణను సిపిఐ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏసీ బస్టాండ్ ప్రారంభించే సమయానికి ప్రభుత్వం మారడంతో గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుంచి వాటిని మరుగున పడేసిందని నెల్లూరు నగరంలో నాడు ఏర్పాటుచేసినదాదాపుగా 10 బస్ షెల్టర్లను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదేవిధంగా పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నిర్మాణంలో ఆగిపోయిన గోష హాస్పిటల్ నిర్మాణము ప్రారంభించి ఐదు సంవత్సరాలు జరిగిన అది పూర్తికాలేదని దానిని వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా కటారి పాలెంలో కమ్యూనిటీ హాలునిర్మాణం పనులు ప్రారంభించి ఐదు సంవత్సరాలైనా అది గత ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆ రోజు నుంచి అలాగే ఉందని తక్షణం వీటన్నిటి పైన మంత్రి ప్రత్యేక దృష్టి ప్రసాదించి వీటన్నిటిని పరిష్కరించాలని కోరడం జరిగింది దీనిపైనమంత్రి స్పందిస్తూ వీటన్నిటికీ తక్షణమే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారని సిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్,ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, సర్దార్, షాకీర్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ ఎన్నికలో దాసరి అశోక్ విజయం

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రంలో ,అన్ని పాఠశాలల్లో గురువారం జరిగినటువంటి విద్యా కమిటీ ఎలక్షన్స్ లో భాగంగా కొండాపురం మండల కేంద్రంలో అన్ని కమిటీలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం అని మండల తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీల్లో ఎన్నికైనటువంటి ఛైర్మన్, వైస్ చైర్మన్, మెంబర్స్,అందరికీ కూడా మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కమిటీల గెలుపుకి కీలక పాత్ర పోషించిన మన ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్కి ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి పథంలో ఉత్సాహవంతులైన మన ఎమ్మెల్యే సలహాలు, సూచనలతో ఆయన సహాయ సహ కారాలతో మండలాన్ని అభివృద్ధి పథం వైపు దూసుకు పోయేలా మనందరం కృషి చేద్దామని తెలియజేస్తూ, ముఖ్యంగా ఈ యొక్క గెలుపుకి సహకరించిన టువంటి, తెలుగుదేశం పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు, పేరెంట్స్కు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇదే ఉత్సాహంతో మనమం దరం కూడా ఐక్యమత్యంతో సమన్వయంతో అందరం కలిసి మెలిసి పని చేసుకుంటూ కొండాపురం మండలాన్ని అభివృద్ధి పథం వైపు అడుగులు వేయాలని కోరుకుంటూ ఆశ భావం వ్యక్తం చేశారు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని లింగగుంట, బొమ్మ వరం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం, గ్రామీణ విత్తనాలు ఉత్పత్తి పై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి శైలజ కుమారి మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసుకునేలా యాజమాన్యం పద్ధతులు గురించి తెలియజేశారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు పురుగులు మందులు వాడడం వలన పంటలు నాణ్యత తగ్గడమే కాకుండా కొన్నిసార్లు విషతుల్యంగా తయారవుతాయని అన్నారు. నేల యొక్క ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తాయని కొంతకాలం తర్వాత ఆహార ఉత్పత్తికి నేలలు అనుగుణంగా ఉండని పరిస్థితులు వస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయం లేదా సహజ వ్యవసాయ పద్ధతిలోనే పర్యావరణానికి అనుకూలంగా పంటలు పండించి విధానాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గీత కుమారి, సేల్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అనంతసాగరం మండలం వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి పెళ్లిరోజు వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని వెంకటరావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుభదిన్ కార్యక్రమంలో భాగంగా మాజీ ఏఎంసీ చైర్మన్, మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి శుక్రవారం విద్యార్థులతో కలిసి పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఎంఈఓ 2 శ్రీనివాసులతో కలిసిమొక్కలు నాటారు. పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో శుభదిన్ కార్యక్రమంలో భాగంగా తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేసి అనంతరం పాఠశాల అభివృద్ధి గురించి ఉపాధ్యాయులతో విద్యాధికారితో మాట్లాడారు. భవిష్యత్తులో పాఠశాల స్థాయిని పెంచుకుందామని తెలిపారు. ఈయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

లారీ మాయం

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని సర్వరాబాదు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా జామాయిల్ పంట నరికి చేరవేస్తున్న లారీని బుధవారం రెవిన్యూ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం విధితమే! అయితే పట్టుకున్న లారీ శుక్రవారానికి కనిపించకుండా పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో జామాయిల్ కర్రను దొంగతనంగా నరికించి అక్రమంగా తరలించే ముఠా యదేచ్చగా తన కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉంది. ఈ నేపథ్యంలో సర్వరాబాదు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే స్పందించిన రెవెన్యూ పోలీసులు అటవీ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారించి సదరు లారీని అదుపులోకి తీసుకోవడం జరిగింది. కానీ తదుపరి ఎలాంటి విచారణ లేకుండా లారీ అదృశ్యమై పోవటం గమనార్హం. గుట్టు చప్పుడు కాకుండా ప్రలోభాలకు లోబడి లారీని వదిలేశారా! లేకపోతే రాజకీయ ఒత్తిళ్లతో వదిలేశారా! విచారణ జరిపి ఎలాంటి తప్పు లేదని రుజువు కావడంతో వదిలేసారా అనే విషయాలు బహిర్గతం కాలేదు. ఇది ఇలా ఉండగా తిరుమలాపురం గ్రామానికి సమీపంలో సుమారు 7 ఎకరాల విస్తరణలోని జామాయిల్ కర్ర ఎలాంటి అనుమతులు లేకుండా నరికించి తరలించేసారని పోలీసులకు బాధితుల దగ్గర నుంచి ఫిర్యాదు రావడం విశేషం. ఈ ఉదంతంపై పోలీసులు ఎలా విచారిస్తారో నిందితులను ఎలా పట్టుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

రిలయన్స్ ఫౌండేషన్ వితరణతో వాటర్ ప్లాంట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వింజమూరు గ్రామానికి చెందిన కొత్తూరులో ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ధరణి సేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ వింజమూరు ప్రాంతానికి చెందిన కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పారిశ్రామిక అనుమతులు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ యల్లాల వెంకట రామిరెడ్డి ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ యల్లాల మంజుల చొరవతో శుక్రవారం వింజమూరు లోని కొత్తూరులో రిలయన్స్ ఫౌండేషన్ వారి వితరణతో స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేదానికి ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వింజమూరు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో వింజమూరు ప్రాంతంలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు, జూట్ బ్యాగులు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని ఈ సందర్భంగా ధరణి సేవా సమితి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యల్లాల శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం నాయకులు గూడా నర్సారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు గుణ్ణం ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,గణపం రమేష్ రెడ్డి వనూరు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ ఎస్ఆర్‌డిపి జెసి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా కందుకూరు మండలం నందు జరుగుతున్న గ్రామ సర్పంచులు గ్రామ కార్యదర్శులకు జరుగుతున్న రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు భాగంగా ఈరోజు రెండవ రోజు మహాదేవపురం గ్రామం నందు ఏర్పాటు చేసి ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్ఆర్‌డిపి జాయింట్ డైరెక్టర్ రామనాథం సందర్శించారు. సంపద కేంద్రం నందు ఏర్పాటు చేసి ఉన్న వర్మికం పోస్ట్ బెడ్లను పరిశీలించారు. ఈ కేంద్రం నందు మంచి వాతావరణము ఉన్నందున మొక్కలను పెంచాలని పూల చెట్లను పెంచాలని అదేవిధంగా ఈ కేంద్రానికి వాటర్ సదుపాయం ఉన్నందున కూరగాయలు కూడా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ ప్రమీల రాణి, ఈఓఆర్డి ఎస్ చంద్ర సేన్, ఆర్డబ్ల్యూఎస్ రీసెర్చ్ కోఆర్డినేటర్ రమణయ్య మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రీన్ అంబాసిటర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌ను కలిసిన అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగర పర్యటనకు విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్ ను నెల్లూరు నగరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్. వారితో పాటు ఆయన సోదరుడు అబ్దుల్ జలీల్ ఉన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో క్యాన్సర్ పై అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన గోడ పత్రికను శుక్రవారం, కలెక్టర్ క్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మునిసిపల్ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూనేడు ప్రజలకుక్యాన్సర్ పై అవగాహన ఎంతో అవసరమని, 15 ఆగస్టు నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్ర మము విజయవంతమవుటకు ప్రభుత్వంతో పాటు రాష్ట్రస్థాయిలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఓ. ఆనంద్, ఎస్పీ జి. కృష్ణ కాంత్,జాయింట్ కలెక్టర్కార్తికేయ,అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ మా అసోసియేషన్ ఈ సంవత్సరం అంతా క్యాన్సర్ కారణాలు ప్లాస్టిక్ వాడుకోవడం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించుటకు నిర్ణయించుకున్నామని, మంత్రి ఆవిష్కరించిన గోడ పత్రికను ప్రతి సభ్యుడి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు, సచివాలయాల వద్ద, పీ. హెచ్.సిల వద్ద, షాపుల వద్ద, జన సమర్థ కూడళ్ళ వద్ద, ఆర్టీసీ, రైల్వే స్టేషన్ దగ్గర అంటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.పి ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, నరసాపురం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేము చాలా చేశాం-మీరేంచేశారో చెప్పగలరా:సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కాకాణికి తెలిసింది ఒక్కటే దోచుకోవడం వైసీపీ హయాంలో పంచ భూతాలను దోచేసి ఇప్పుడు దొంగే దొంగ.దొంగ అంటూ కేకలుపెడుతున్నాడు అని పొదలకూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్ శాఖలను పడుకోబెట్టేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఆ శాఖలకు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించి నిర్వీర్యం చేశారు. 2014-19 మధ్యకాలంలో ఉద్యాన శాఖ పరిధిలో అమలు చేసే వివిధ స్కీముల ద్వారా జిల్లాలో371 కోట్లు ఖర్చుపెట్టాంఅదే 2019-24 మధ్య కాలంలో కేవలం 119 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అందులోనూ 1.87 కోట్లను ఆ ప్రభుత్వం బకాయి పెట్టగామా ప్రభుత్వం వచ్చాక మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు 1.57 కోట్లు విడుదల చేశారు . జిల్లాలో మళ్లీ ఇప్పుడు10 కోట్లు ఉద్యాన రైతుల కోసం ఖర్చుపెట్టేందుకు ప్రణాళికసిద్ధం చేశారు. వైసీపీ పాలనలో తోడేరు రెడ్డి మంత్రిగా వెలగబెట్టి ఉద్యాన రైతుల కోసం మేము ఖర్చుపెట్టిన దాంట్లో మూడో వంతు కూడా ఖర్చు పెట్టలేక పోయారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి తీసుకుంటే 2014-15,2018-19 మధ్యకాలంలో 36.74 కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ హయాంలో 18.73 కోట్లు ఖర్చు చేశారు సామాజిక సాగునీటి గుంతలకు మా ప్రభుత్వ హయాంలో 70 వేలు నుంచి20 లక్షల వరకు ఉచితంగా ఇచ్చాం. రైతుల కోసం ఎన్నోపథకాలు అమలుచేశాంమంత్రిగా కాకాణి ఏనాడైనా ఇలా పథకాలు అమలు చేశారా. కనీసం వాటి గురించి తెలుసా. ఎప్పుడైనా ఒక్క సమీక్ష పెట్టారా ఎంతసేపటికి కలెక్షన్లు లెకపెట్టుకోవడంతోలు గేట్లలో దండు కోవడంతో సరి పెట్టుకున్నాడు.తమ హయాంలో ఐదు ఎకరాల లోపు రైతులకు 90శాతం సబ్సిడీతో సూక్ష్మసేద్య పరికరాలు అందజేశాం వైసీపీ పాలనలో రైతులకు ఏ వ్యవసాయ పరికరం అందకుండా చేశారు. ఏ రోజైనా రైతుల కోసం మంత్రిగా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి గడప తొక్కాడా అని అన్నారు. కనీసం ఆధైర్యం ఉండిందా ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ధైర్యం నాకుందిఅన్నారు. గతంలో నెల్లూరు ప్రాంతంలో గిరిజనుల కోసం ఐటీడీపీ సాధించిన విషయాన్ని గుర్తు చేశాను. ప్రజల కోసం మేము చేసినవి చెప్పేందుకు అనేకం ఉన్నాయి.కాకాణికి చెప్పుకోవడానికి ఉన్నది ఒక్కటే సవిటి కాలువల మీద విగ్రహాలు నిర్మించడం చిట్టేపల్లిలో క్వార్ట్జ్ తవ్వకాలకు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణపై మాట్లాడటానికి కాకాణికి సిగ్గుందా అని అన్నారు.

అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలి

మంత్రి నారాయణకు సిపిఐ నేతలు వినతి - టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: భారత కమ్యూనిస్టు పార్టీనగర పార్టీఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్కార్యాలయంలోజరిగిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మున్సిపల్ మంత్రి నారాయణకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర నాయకులువాటంబేటీ నాగేంద్ర మాట్లాడుతూ నగరంలోఉన్నటు వంటి ఇరిగేషన్ కాలువలు డ్రైనేజీ కాలవలను ఆక్రమించి, అక్రమంగా రిజిస్ట్రేషన్లేయించుకుని దాని మీద ఇండ్లు నిర్మిస్తున్న వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణను కోరారు. నెల్లూరు నగరంలోని పొగతోట నందు ఇరిగేషన్ కాలువను తమ వ్యక్తిగత నివాస స్థలంగా రిజిస్ట్రేషన్ చేయించి కాలువ మీద పిల్లర్లు వేసి రెండు అంతస్తుల భవనం నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులుఎన్ని ఫిర్యాదులుచేసినా,కనీసం దానిమీద చర్యలు లేవు, వారికి నోటీసులుఇచ్చామనిఅధికారులు చెబుతున్న వారు మాత్రం ఏదేచ్ఛగా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసుకుంటా మన్నారు, కానీ దీని మీద ఎటువంటి చర్యలు లేవు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్అధికారైనదేవి కుమారి పనితీరుమీదఉన్నతాధికారులు దృష్టి సారించాలి, అయితే నగరంలో ప్రధానమైనటువంటి ప్రాంతాల్లో ప్రభుత్వభూములు కాలువభూములుఅవన్నీకూడా ఎక్కువ భాగం ఆక్రమలకు గురవుతున్న స్పందించినటువంటి టౌన్ ప్లానింగ్ అధికారి మీద చర్యలు తీసుకోవాలని, కాలువను రిజిస్ట్రేషన్ చేసినటువంటి రిజిస్ట్రేషన్ అధికారి మీద శాఖా పరమైన చర్యలు తీసుకొని విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలి అని మంత్రి నారాయణ కోరడం జరిగింది దీనిపైన ఆయన పరిశీలించి ఈ అక్రమ కట్టడము మీద చర్యలు తీసుకోమని కార్పొరేషన్ కమిషనర్కు సిఫార్సు చేసారని, అదేవిదంగా టౌన్ ప్లానింగ్ అధికారి, దేవికుమారి, సూపర్ వైజర్ ప్రకాష్‌ల మీద చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పి.లీలామోహన్,వెంకటేష్ కుమార్, దారరమే ష్, నరసింహ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

-ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు జాతీయ రహదారి కొండూరు సత్రం సమీ పంలో శు క్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికీ గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు పుప్పాల ఆవులయ్య తమిళనాడు రాష్ట్రం వేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో అతని స్నేహి తుడు ఒరుసు వెంకటేషులకి వెన్నుపూస నొప్పి ఉన్నందున అక్కడ ట్రీట్మెంట్ చేయించుకొని తిరిగి మదిరి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా కి కారులో పోతా ఉండగా, కొండూరు సత్రం దాటిన తర్వాత చెన్నై నుండి నెల్లూరు రోడ్ లో ముందు పోతున్న లారీ వెనకాల గుద్దుకొనగా మృతుడికి తగిలిన గాయాలు వలన నెల్లూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని పోగా అచ్చట చనిపోయినట్లు. మృతునికి ముగ్గురు సంతానం ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడ సంతానం మృతుడు పాస్టర్ ఉద్యోగం చేసి జీవిస్తున్నట్లు తెలిసింది మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332